క్లుప్తంగా

నందీశ్వరుడికి ప్రదోషకాల అభిషేకం



నందీశ్వరుడికి అభిషేకం చేస్తున్న దృశ్యం

మహానంది: మహానందిలో కొలువైన శ్రీ మహానందీశ్వరస్వామి గర్భాలయం ఎదురుగా ఉన్న నందీశ్వరుడికి ఆదివారం, బహుళ త్రయోదశి పురస్కరించుకుని ప్రదోష కాలంలో సాయంత్రం ప్రదోషకాల అభిషేకం వైభవంగా నిర్వహించారు. ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు ముందుగా గణపతిపూజ, కలశపూజ, నందీశ్వర ఆహ్వానం, పీఠార్చన పూజలు చేశారు.

పోలింగ్ కేంద్రాలు సిద్ధం

నందికొట్కూరు: సార్వత్రిక ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశామని మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని 13 పాఠశాలలో 37 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు తదితర పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. చెత్తాచెదారం లేకుండా పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచామని చెప్పారు.

ట్యాంకర్లతో నీటి సరఫరా

పాములపాడు: మండలంలోని జూటూరు గ్రామంలో సర్పంచు నాయిని సావిత్రమ్మ ఆధ్వర్యంలో ఆదివారం ట్రాక్టర్ ట్యాంకర్లతో నీటిని సరఫరా చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రస్తుతం సరఫరా అవుతున్న నీరు సరిపోవడం లేదన్నారు. దీంతో సమస్య తలెత్తకుండా ప్రజల దాహార్తి తీర్చేందుకు ట్రాక్టర్ ట్యాంకర్లను ఏర్పాటు చేశామని చెప్పారు.

విద్యుత్ మోటారుకు మరమ్మతు

మండలంలోని ఇస్కాల గ్రామంలో సర్పంచు మౌలాలి విద్యుత్ మోటారుకు ఆదివారం మరమ్మతు చేయించి నీటిసరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టారు.

సమస్యలు సృష్టిస్తే చర్యలు

మిడుతూరు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో సమస్యలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ జగన్ మోహన్ హెచ్చరించారు. ఆదివారం మండలపరిధిలోని పీరుసాహెబ్ పేట గ్రామంలో బీసీ కాలనీలో పోలీసు కవాతు నిర్వహించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

శ్రీశైలంప్రాజెక్టు: సున్నిపెంట గ్రామంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఎదురుగా ఉన్న గృహంలో అక్రమంగా దాచిన 138 మద్యం బాటిళ్లను సున్నిపెంట సీఐ రమేష్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు ఆదివారం రాత్రి ఆకస్మికంగా ఇంట్లో సోదాలు చేయగా 138 క్వాటర్ బాటిళ్లు దొరికినట్లు తెలిపారు. ఇంటి యజమాని బ్రహ్మం, అతని కుమారుడు, అతని అనుచరుడుని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే

ఆత్మకూరు: పట్టణంలోని ఎల్.వి.కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ షంషుద్దీన్ కుమార్తె నిఖా వేడుకల్లో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

జగనన్నను గెలిపిద్దాం



బిజినవేములలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మండలాధ్యక్షుడు రవియాదవ్

నందికొట్కూరు రూరల్ : జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాలంటే మళ్లీ సీఎంగా ప్రజలు ఆయననే ఎన్నుకోవాలని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రవియాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

గడ్డివాములు దగ్ధం

మహానంది: బండిఆత్మకూరు మండలం రామాపురం గ్రామంలో ఆదివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బోయ సుధాకర్‌కు చెందిన గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామస్తులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

హోమ్ ఓటింగ్ వంద శాతం

పగిద్యాల: మండలంలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ వంద శాతం పూర్తి అయిందని పీఓ మధుసూదన్ రావు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మొదటిసారి కల్పించిన ఈ అవకాశానికి మండల వ్యాప్తంగా 15 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆదివారం జరిగిన హోమ్ ఓటింగ్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూనగర్, పాత, కొత్త ముచ్చుమర్రి, పగిద్యాల, సంకిరేణిపల్లె, లక్ష్మాపురం, గ్రామాల తిరిగి 15 మంది ఓటర్ల ఓట్లు వేయించామని చెప్పారు.

హోం ఓటింగ్‌లో 21 ఓట్లు పోల్

పాములపాడు: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులకు సంబంధించి హోం ఓటింగ్‌లో 21 ఓట్లు పోలయ్యాయని పోలింగ్ ఆఫీసర్ నాగమ్మ తెలిపారు. తుమ్మలూరు 2, ఇస్కాల 3, పాములపాడు1, వానాల 2, కృష్ణానగర్ 2, బానుముక్కల 3, బానకచెర్ల 1, వేంపెంట 4, కృష్ణారావుపేట 2 చొప్పున ఓట్లు పోలయ్యాయన్నారు.

పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీని గెలిపించాలి

- బుడ్డా తిట్లే నాకు దీవెనలు..
- ప్రజల ఆశీస్సులతో మంచి మెజార్టీతో గెలుస్తా
- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- కొత్త రామాపురం, కొట్టాలచెరువు, వేల్పనూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం
- నీరాజనం పలికిన ప్రజలు



వేల్పనూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

ఆత్మకూరు: గ్రామాల్లో టీడీపీ నాయకులు చెప్పే మాటలు నమ్మవద్దు, సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని కొత్త రామాపురం, కొట్టాల చెరువు గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తనను తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని, ఆయన తిట్లే నాకు దీవెనలన్నారు. దేవుడు ఉన్నాడు. ప్రజల ఆశీస్సులు నావెంటే ఉన్నాయి, మీ ఆదరాభిమానాలతో మంచి మెజార్టీతో గెలుస్తానన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఈ ఎన్నికలు నిరుపేదల అభివృద్ధి కోసం జరుగుతున్న ఎన్నికలని, తలరాతలు మార్చే ఎన్నికలన్నారు. కొత్త రామాపురం గ్రామంలో ఒక కులమంతా టీడీపీ వైపు ఉంటే రామచంద్రుడు సింగిల్‌గా సింహంలా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలుపుకొని వైఎస్సార్‌సీపీని ముందుకు నడిపిస్తున్న నాయకుడని చెప్పారు. ఆ నాయకుడి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీకి భారీ మెజార్టీ తీసుకురావాలన్నారు. కొత్త రామాపురం గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. దేవాలయాలకు, చర్చిలకు సాయం చేశారని, రహదారులు కూడా వేశామని చెప్పారు. టీడీపీ నాయకుడు చంద్రబాబు నాయుడు ఎన్ని హామీలు ఇచ్చినా నెరవేర్చలేదన్నారు. అబద్ధాల చంద్రబాబునాయుడి మాటలను నమ్మి ప్రజలు మోసపోరాదన్నారు.

ఎమ్మెల్యేకు ఘనస్వాగతం

ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి కొత్త రామాపురం, కొట్టాల చెరువు గ్రామాల్లో ప్రజలు ఘనస్వాగతం పలికారు. భారీ గజమాలతో, బైకు ర్యాలీ నిర్వహించి పూల వర్షం కురిపిస్తూ స్వాగతించారు. ఎమ్మెల్యే సంక్షేమ పథకాలను వివరించేటప్పుడు జై జగన్, జై శిల్పా అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో తమను ఇంతగా ఆదరిస్తున్నారని, తిరిగి ఎమ్మెల్యేగా మరోమారు గెలుపొందుతానన్న నమ్మకం ఏర్పడిందన్నారు. కొట్టాల చెరువు చెంచుగూడెం అభివృద్ధికి కృషి చేస్తామని, ఈ గూడెంలో భారీ మెజార్టీ రావాలని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక పంచాయతీగా ఏర్పడిందని చెప్పారు. గిరిజనులు మాట్లాడుతూ.. తమకు ఏ సౌకర్యం కావాలన్నా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. ఇందుకు ఎమ్మెల్యే శిల్పాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం చెంచుగిరిజనులు హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొత్త రామాపురం రామచంద్రుడు, శివరామ్, విజయ్‌భాస్కర్, రాజేష్, సర్పంచ్ నాగలక్ష్మమ్మ, దేవన్న, రమణ, చిన్నా, నాగేశ్వరనాయక్, జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, బందెల మాబు, మండలాధ్యక్షులు రాజమోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి, గుంట శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బుడ్డా శేషారెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

చేసిన మంచిని చూపించి ఓట్లు అడగాలి

వెలుగోడు: చేసిన మంచిని చూపించి ఓట్లు అడగాలని గాని ప్రజలను భయపెట్టడం సమంజసం కాదని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ఓటమి భయంతో టీడీపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి తిట్ల దండకం మొదలుపెట్టారని మండిపడ్డారు. ఆదివారం అయ్యవారిపల్లె, వేల్పనూరులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుడ్డా శేషారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేయగా, పార్టీ శ్రేణులు గజమాలతో వారిని ఘనంగా సత్కరించారు.

వేల్పనూరులో రూ.కోట్లతో అభివృద్ధి పనులు

మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామం వేల్పనూరులో రూ.2 కోట్లతో పీహెచ్‌సీ నిర్మించామని, రోడ్లు వేశామని, సచివాలయాలు నిర్మించామని ఎమ్మెల్యే అన్నారు. ఇదంతా అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. సంక్షేమం అందడం లేదంటున్న టీడీపీ నేత ఊర్లోనే 2,100 కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించామని, అందలేని నిరూపిస్తే తాను పోటీ నుంచి తప్పుకుంటానని, ఇందుకు బుడ్డా రాజశేఖరరెడ్డి సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు.

రాజశేఖరరెడ్డి బెదిరింపులకు భయపడొద్దు

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి అన్నారు. 2014–2019 మధ్య చంద్రబాబు ఎలాంటి పాలన అందించారో, జగనన్న పాలనలో ఎలాంటి పాలన అందిందో ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోని నిర్భయంగా ఓటు వేయాలన్నారు. 2014లో వైఎస్ జగన్ మద్దతుతో రాజశేఖరరెడ్డి గెలిచి.. స్వార్థం కోసం టీడీపీలోకి వెళ్లారని విమర్శించారు. వేల్పనూరు గ్రామంలో టీడీపీ సానుభూతిపరులు కూడా వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు పొందారని, మిరప పంట ఇన్‌పుట్ సబ్సిడీ పొందారని గుర్తు చేశారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా మీ వెంటే ఉంటానని, గ్రామానికి కావలి కాపరిగా పని చేస్తున్నానని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సర్దార్‌మియా, మద్దెల వెంకట్రామిరెడ్డి, మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, కే. రామ్మోహన్‌రెడ్డి, సర్పంచ్ జయపాల్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యూనుష్, ఇతర గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలోకి పోటెత్తిన చేరికలు



పార్టీలోకి చేరిన వారితో శిల్పా కార్తీక్‌రెడ్డి



పార్టీలో చేరిన పుట్టుపల్లె వాసులతో శిల్పా కార్తీక్‌రెడ్డి



జెడ్.శ్రీనివాసరెడ్డి, జయకృష్ణల సమక్షంలో పార్టీలోకి చేరిన వారితో శిల్పా కార్తీక్‌రెడ్డి

ఆత్మకూరు: టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు పోటెత్తాయి. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో 1వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు కలిముల్లా ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన ఇటుకల బట్టి మాబాషా, ఆర్ ఖాజా, డ్రైవర్ ముర్తుజావలితో పాటు 30 కుటుంబాలు టీడీపీని వీడి శ్రీశైలం నియోజకవర్గం నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి శిల్పా కార్తీక్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆటో శంషావలి, జబీవుల్లా, వలి, సలాం, జాకీర్, రఫిక్, ఖాదర్‌వలీ, షేక్షావలి, ముర్తుజావలి, ఖాదర్‌వలి, ముర్తుజావలి, చిన్నసూరి, బుజ్జి, మహేష్, రఫిక్, సమీర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు జెడ్.శ్రీనివాస్‌రెడ్డి, జయకృష్ణ ఆధ్వర్యంలో ఏకలవ్య నగర్ టీడీపీకి చెందిన రంగస్వామి, చిన్న నరసింహులు, ఆంజనేయులు, నాగరాజుతో పాటు 10 కుటుంబాలు టీడీపీని వీడి శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి సమక్షంలో చేరాయి.

పుట్టుపల్లెలో టీడీపీని వీడిన 30 కుటుంబాలు

మహానంది: పుట్టుపల్లెలో టీడీపీకి చెందిన 30 కుటుంబాల వారు కార్తీక్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. గ్రామానికి చెందిన శ్రీనివాసులు, సుంకన్న, నాగసాయి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి, యువనేతలు ఒంటెద్దు వీరారెడ్డి, కుంచపు శ్రీనివాసులు, రఘురామిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సుపరిపాలన సాధ్యం



శ్రీశైలంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



మహిళకు బొట్టు పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శిల్పా చెల్లెలు తిలోత్తమ రెడ్డి

శ్రీశైలంటెంపుల్/శ్రీశైలంప్రాజెక్టు: జగనన్నతోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎం.ఏ.రజాక్ తెలిపారు. ఆదివారం శ్రీశైలంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒక ఓటు ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి, మరొ ఓటు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డికి వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు టీఎండీ.రఫి, ప్రభావతి, పార్వతమ్మ, లక్ష్మీదేవి, కోటమ్మ, సవమ్మ, విష్ణు, ఏడుకొండలు, సీతారాంనాయక్, ఇంద్రజ, నటరాజ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చెల్లెలు తిలోత్తమ రెడ్డి సున్నిపెంటలోని బండ్లబజార్, చేపలమార్కెట్, కుమారస్వామి లైన్, నాల్లవలైన్, ఎలిమెంటరీ స్కూల్, ఆశ్రమం తదితర ఏరియాలలో ప్రచారం నిర్వహించారు. లింగాలగట్టు గ్రామంలో ఎమ్మెల్యే శిల్పాకు మద్దతుగా పార్టీ నాయకులు కొండబాబు, చెన్నయ్య తదితరులు ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టి వెంకటరెడ్డి, శోభన్‌బాబు, కన్వీనర్లు సురేష్, యేసయ్య, దానియేలు, దమయంతి, సరస్వతి, రామయ్య, మల్లికార్జున, ప్రభాకర్, చిన్నవెంకటచెన్నయ్య, రాజేష్, శివ, జె.బాబు, టీ.ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

మహానంది: బండిఆత్మకూరులో మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి కోడలు శిల్పా మాన్వితారెడ్డి బండిఆత్మకూరు మండలం సంతజూటూరులో ప్రచారం నిర్వహించారు. ఉప సర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ విభాగం మండల అధ్యక్షుడు దీప్‌కాంత్‌రెడ్డి, సాగేశ్వరరెడ్డి, పెద్ద మహానందిరెడ్డి, లోకేశ్వరరెడ్డి పాల్గొన్నారు. బొల్లవరంలో మాజీ సర్పంచ్ బండి రమణయ్య, మాజీ ధర్మకర్త బండి శ్రీనివాసులు ఎన్నికల ప్రచారం చేశారు.

టీడీపీ నేతల మాయ మాటలు నమ్మొద్దు

మహానంది: అధికారం, ఓట్ల కోసం టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మవద్దని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తనయుడు, యువనేత శిల్పా కార్తీక్‌రెడ్డి తెలిపారు. మహానంది మజరా గ్రామం అయ్యన్ననగర్‌లో ఆదివారం రాత్రి గ్రామస్తులతో మాట్లాడారు. సమస్యలను ఎన్నికల అనంతరం పరిష్కరిస్తామన్నారు. జయసింహారెడ్డి, మనోహర్‌రెడ్డి, భూమా సుబ్బరామయ్య, రామాంజనేయులు, రాజు పాల్గొన్నారు. అనంతరం తెలుగుగంగ కట్ట సమీపంలో ఉన్న చెంచులక్ష్మి గూడేనికి వెళ్లారు. మహానంది సర్పంచ్ చలంచలం శిరీష, ఎంపీటీసీ బంగి వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, ఒంటెద్దు వీరారెడ్డి, తదితరులతో కలిసి గిరిజనుల సమస్యలను విన్నారు.

ఆత్మకూరు: పట్టణంలోని 55వ బూత్ 20వ వార్డులో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జెడ్.శ్రీనివాస్‌రెడ్డి, జయకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బాలేశ్వరయ్య, రాఘవ, కిట్టు, శివ, శిల్పన్న, జయకృష్ణ, జెడ్.హర్షవర్ధన్‌రెడ్డి, రాఘవ, కిట్టు, శివ, రంగస్వామి పాల్గొన్నారు.



బండిఆత్మకూరులో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి



సంతజూటూరులో మాన్విత రెడ్డి ప్రచారం



చెంచుగూడెంలో గిరిజనుల సమస్యలు తెలుసుకుంటున్న శిల్పా కార్తీక్‌రెడ్డి



20వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

జనరంజక పాలన జగనన్నతోనే సాధ్యం

నందికొట్కూరు: జనరంజక పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి కోడలు మీనాక్షి అన్నారు. ఆదివారం పట్టణంలోని 17వార్డులో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌ను, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. టీడీపీకి ఓటేస్తే సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని గుర్తు చేశారు. ప్రచారంలో డాక్టర్ లతారెడ్డి, శృతి, రాధమ్మ, విజయమ్మ, సుభద్ర, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు రవూఫ్, లాలు, పట్టణ అధ్యక్షులు మన్సూర్, నాయకులు ఉస్మాన్, డాక్టర్ రఫి, జబ్బార్, సలాం, రజనీకుమార్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



17వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎంపీ పోచా కోడలు మీనాక్షి



తరిగోపులలో రోడ్డు షో నిర్వహిస్తున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, దారా సుధీర్

జగనన్నను ఎదుర్కొనలేకనే పొత్తులు

- అమలుకు సాధ్యం కాని చంద్రబాబు హామీలను నమ్మి మోసపోవద్దు
- జగనన్న మాట ఇచ్చాడంటే తప్పక నెరవేర్చుతాడు
- ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం
- శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్



మాట్లాడుతున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్

జూపాడుబంగ్లా: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కొనలేకనే చంద్రబాబు బీజేపీ, జనసేన పార్టీలతో పొత్తుపెట్టుకున్నాడని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ అన్నారు. ఆదివారం మండలంలోని 80బన్నూరు, పోతులపాడు, చాబోలు, తరిగోపుల, పి.లింగాపురం, పారుమంచాల, తూడిచెర్ల గ్రామాల్లో ఎక్కలదేవి చంద్రమౌళితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన వారందరి బ్యాంకు ఖాతాల్లో దళారుల ప్రమేయం లేకుండా నగదు జమచేయటానికి సహించలేని చంద్రబాబు పేదలకు అడుగు అడుగునా అడ్డుపడ్డాడని విమర్శించారు. అధికారం కోసం చంద్రబాబు ప్రజలను నమ్మించి మోసగించే నైజం కలిగిన వ్యక్తి అని, ఆయనను 2014లో నమ్మినందుకే రైతులు, పొదుపు మహిళలు, నిరుద్యోగ యువకులను నట్టేటముంచాడని గుర్తుచేశారు. జగనన్న ఓసారి హామీఇచ్చాడంటే తప్పకనెరవేర్చుతాడని తెలిపారు. జగనన్న ఐదేళ్ల పాలనలో ఆయన రెండేళ్లు కరోనా రాగా మిగిలిన మూడేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా నెరవేర్చాడని తెలిపారు. సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలన్నా, మిగిలిన సమస్యలు పరిష్కారం కావాలన్నా ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లువేసి మరోమారు జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

ఆశీర్వదిస్తే మీ కష్టాలను దూరం చేస్తా

తనకు ఓట్లువేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే బడుగు బలహీనవర్గాల కష్టాలను దూరం చేస్తానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ అన్నారు. డాక్టర్ వృత్తిలో ఉన్న తానకు జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే టికెట్ కేటాయించి నందికొట్కూరుకు పంపారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎక్కలదేవి చంద్రమౌళి అన్నారు. ఎస్సీలలో మాల, మాదిగలకు చట్టసభల్లో సముచిత న్యాయం కల్పించి వారిని అభివృద్ధి పథంలో నడిపించిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా దారా సుధీర్‌ను ఎంపీగా పోచాబ్రహ్మానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, సర్పంచులు శ్యామలమ్మ, నాగార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎల్లారెడ్డి, మద్దిలేటిరెడ్డి, గోపాల్‌రెడ్డి, మోహన్ రెడ్డి, మద్దికుంట రేణుకమ్మ, దొడ్డాసుధాకర్, వైస్ సర్పంచ్ చెన్నారెడ్డి, రామలింగారెడ్డి, చంద్రారెడ్డి, శేఖర్‌రెడ్డి, మండడి సతీష్‌రెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, పీఎం మహేష్, పుల్లారెడ్డి, దినేష్, నరసింహయాదవ్, మాధవరం ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని గెలిపించుకుందాం



ఏబీఎం పాలెంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి డాక్టర్ లతారెడ్డి, మున్సిపల్ చైర్మన్

నందికొట్కూరు: సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ సతీమణి డాక్టర్ లతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఏబీఎం పాలెంలో వైస్ చైర్మన్ ప్రశాంతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగనన్న గెలుపు ప్రజల కోసమేనన్నారు. ప్రతి పేదవాడికి జరిగిన మేలును తన సంతోషంగా భావించే గొప్ప మనస్సున్న వ్యక్తి సీఎం వైఎస్ జగనన్ననే అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిల ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, కౌన్సిలర్లు చిన్నరాజు, నాయకులు రామకృష్ణ, ఉపేంద్రారెడ్డి, గోవిందరెడ్డి, జబ్బార్, లక్ష్మిరెడ్డి, డాక్టర్ రఫి, కోకిల రమణారెడ్డి, సులోచన, ఆర్ట్ శ్రీను, వెంకటస్వామి, రాజు, జగన్ రఫి, బఱ్రెగొడ్లబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి



ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బైరెడ్డి మల్లికార్జునరెడ్డి

మిడుతూరు: ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయడానికి అందరూ బాసటగా నిలవాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎస్సీ కాలనీ, తెలుగు పేట, చాకలిపేట, బోయ పేట, తదితర కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నందికొట్కూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బక్కన్న, విజయనాయుడు, రామానాయుడు, జనార్దన్, సురేష్, యరభం సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం



ఎర్రకుంటలో ప్రచారం చేస్తున్న జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి

కొత్తపల్లి: ఓటుహక్కు కలిగిన అందరం ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దామని, జగనన్నను మళ్లీ గెలిపించుకుందామని జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయం పరిధిలోని మజరా గ్రామాలైన పాలెంచెరువు, చదరంపెంట, ఎర్రకుంట గూడెలలో సర్పంచు మశమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల 13 వతేదిన జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రవీంద్రారెడ్డి, రామిరెడ్డి, మహేశ్వరరెడ్డి, చంద్రమౌలి, మల్లయ్య, లోకేశ్వరరెడ్డి, నాగేశ్వరరెడ్డి, లింగస్వామి, వెంకటలింగన్న, దుర్గం రమణారెడ్డి, బంజా తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే మహిళల అభివృద్ధి



తరిగోపులలో ప్రచారం నిర్వహిస్తున్న మద్దికుంట రేణుకమ్మ

జూపాడుబంగ్లా: మహిళలు, రైతులు అభివృద్ధి పథంలో నడవాలంటే ఫ్యాన్‌గుర్తుపై ఓటువేసి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని తర్తూరు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకురాలు మద్దికుంట రేణుకమ్మ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తర్తూరు, తరిగోపుల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని భావించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమపథకాల్లో మహిళలకు పెద్దపీట వేశారన్నారు. వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేశారన్నారు. ఈనెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, ఎంపీ అభ్యర్థి పోచబ్రహ్మానందరెడ్డి లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, చిన్నకృష్ణారెడ్డి, అలీంబాషా, ఎంపీటీసీ సుజాతమ్మ, నాగేశ్వరరెడ్డి, వీరస్వామి, శివశంకర్‌రెడ్డి, పీఎస్ నాగిరెడ్డి, పీఎం మహేష్‌రెడ్డి, పుల్లారెడ్డి, వెంకటరెడ్డి, సుంకిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అయ్యపురెడ్డి, బోయనాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జగనన్న కృషి



ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి

పగిద్యాల: ఐదేళ్లలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేసి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లక్ష్మాపురం– 3 సచివాలయం పరిధిలోని తూర్పుప్రాతకోట గ్రామంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల ఓటింగ్‌లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకే వేయాలని ఓటర్లను కోరుతూ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు బొరెల్లి శ్యామలమ్మ, మండల కో ఆప్షన్ సభ్యుడు అస్లాంబాషా, నాయకులు పలుచాని విజయ్‌మోహన్‌రెడ్డి, నాగేశ్వరరెడ్డి, పుల్లారెడ్డి, అంబటి శివశంకర్‌రెడ్డి, కుమ్మరి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.